రూ.1. 15కోట్ల నగదు జప్తు

- రూ.1.06 కోట్లు విడుదల :
- పెద్దపల్లి లోక్‌సభ ఎన్నికల ఆర్వో ముజామ్మిల్‌ఖాన్

పెద్దపల్లి, ఏప్రిల్29: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో ఇప్పటి వరకు రూ. 1, 15, 91, 792 నగదు జప్తు చేయగా, వీటిలో రూ. 1, 06,85, 042 విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రూ. 14, 33, 550 సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి రూ. 5,83,800 విడుదల చేశామని తెలిపారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రూ. 6, 81, 830, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రూ.10, 05, 500 సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని తెలిపారు. ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రూ.25, 66, 710 నగదు, రూ. 28, 600 విలువైన చీరలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు పరిశీలించి రూ. 25, 09, 710, 80 చీరలను విడుదల చేశామని తెలిపారు. చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రూ. 5, 49,200 , బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రూ. 40, 96, 772 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రూ. 12, 58, 230 నగదు సీజ్ చేయగా, ఆధారాలు పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ రూ. 1, 06, 85, 42 నగదు విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా రూ. 9, 06, 754 విడుదల చేయలేదని స్పష్టం చేశారు.

రేపటి నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్29: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో గ్రామాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని డీవైఎస్‌వో ఏ సురేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండలంలోని రేగడి మద్దికుంటలో టెన్నికాయిట్ (కోచ్ డీ రమేశ్), రాఘవాపూర్‌లో పీఈటీ డాక్టర్ వేల్పుల సురేందర్ ఆధ్వర్యంలో హ్యాండ్ బాల్, అప్పన్నపేటలో రాజు ఆధ్వర్యంలో వాలీ బాల్, బొంపల్లిలో టీ కుమార్ ఆధ్వర్యంలో వాలీబాల్, కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లిలో ఏ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో బాక్సింగ్, కాల్వశ్రీరాంపూర్‌లో డీ రాజు ఆధ్వర్యంలో ఖో–ఖో, జూలపల్లి మండలంలో కోచ్ సతీశ్ ఆధ్వర్యంలో వాలీబాల్, కనగర్తిలో జే విష్ణు ఆధ్వర్యంలో అథ్లెటిక్స్, ధర్మారం మండలం నందిమేడారంలో కొమురయ్య ఆధ్వర్యంలో వాలీబాల్, సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో ఎండీ అస్లాం ఆధ్వర్యంలో వాలీబాల్‌లో శిక్షణ ఇస్తారని వివరించారు. మే1 నుంచి 31 వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి ఎండల నేపథ్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్29: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు స్వప్న అన్నారు. మండలంలోని భోజన్నపేటలో సోమవారం ఉపాధి హామీ మహిళా కూలీలకు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సఖీ కేంద్రం సేవలను వివరించారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని వినియోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు. కార్యదర్శి దివ్య, పలువురు అధికారులు సిబ్బంది ఉన్నారు.

రెండు క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిషేధిత అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా ఆర్‌పీఎఫ్ చేపట్టిన ఆపరేషన్ నార్కోస్, సత్కార్క్ కింది రామగుండం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్) సీఐ బుర్ర సురేశ్‌గౌడ్ ఆదివారం రాత్రి రూ. రామగుండం రైల్వేస్టేషన్‌లో 80వేల విలువైన 200కిలో నల్లబెల్లం పట్టుకున్నారు. రైల్వేస్టేషన్‌లో ఆగిన అండమాన్ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీలు నిర్వహించగా గుర్తు తెలియని వ్యక్తి సంచుల్లో తరలిస్తుండగా బెల్లం స్వాధీన పరుచుకోని రామగుండం ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్‌కు అప్పగించినట్లు సీఐ తెలిపారు. రైలులో అక్రమంగా రేషన్ బియ్యం, కలప, గంజాయి, బెల్లం నిషేధిత వస్తువులు రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్‌పీఎఫ్ హెచ్చరించారు. ఆర్‌పీఎఫ్ సిబ్బంది లోకేంద్ర, ఓంవీర్, దినేశ్, చందు ఉన్నారు.


కమాన్‌పూర్ : జూలపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


గోదావరిఖని : కరపత్రాలు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- ఎన్టీపీసీలో విస్తృత ప్రచారం

జ్యోతినగర్, ఏప్రిల్ 28: మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్, అన్నపూర్ణకాలనీలో విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సింగరేణి కార్మికుడిగా ఇక్కడి ప్రజల కష్టాలు తెలుసని చెప్పారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా బాధ్యతను మరిచిందని విమర్శించారు. ప్రజా సమస్యపై ప్రశ్నించే గొంతుకగా మీ ముగింట్లోకి వచ్చిన తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జంగాపల్లి సరోజన, జనగామ కవిత సరోజన, కల్వచర్ల కృష్ణవేణి, కుమ్మరి శ్రీనివాస్, రమణారెడ్డి, నాయకులు అచ్చె వేణు, కాల్వ శ్రీనివాస్, నూతి తిరుపతి, మెతుకు దేవరాజు, సీహెచ్ మొగిళి, పీటీ స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, బుర్ర శంకర్‌గౌడ్, వీరాలాల్, ఈదునూరి అశోక్, పర్వతాలు, తోకల రమేశ్, బొడ్డు రవీందర్, జక్కుల తిరుపతి, గాదం విజయ ఉన్నారు.

జ్యోతినగర్ : ప్రచారంలో భాగంగా హోటల్‌లో దోశ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

పెద్దాపూర్‌లో ఇంటింటా ప్రచారం

జూలపల్లి, ఏప్రిల్ 29 : పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ పెద్దాపూర్‌లో ఆ పార్టీ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో కరపత్రాలు, పోస్టర్లు విడుదల చేశారు. ఓటర్లను కలుస్తూ పదేండ్ల బీఆర్ఎస్ పాలన పనితీరు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణిని వినిపించే సత్తా బీఆర్ఎస్‌కే ఉందన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఈశ్వర్‌ను పార్లమెంట్‌కు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ నాయకులు కల్లెపెల్లి అంజయ్య, కల్లెపెల్లి స్వామి, అరికోళ్ల శంకర్ పాల్గొన్నారు.

జూలపల్లిలో ప్రచారం..

కమాన్‌పూర్,ఏప్రిల్ 29: పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు జూలపల్లిలో ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఇప్పటికే రైతు బంధు, రైతు రుణమాఫీ చేయకుండా రైతులను ఆగం పట్టిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాచకొండ లక్ష్మి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్, యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, గుర్రం లక్ష్మీమల్లు, మల్లేశ్, నీలం సరిత, నారాయణ, మాజీ ఉపసర్పంచ్ సాయికుమార్, రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, కొంరయ్య, సంపత్, రామ్మూర్తి, కొలిపాక శంకర్, అనవేన దేవేందర్, తిరుపతి, సుధాకర్, రాజయ్య, భూమయ్య, చొప్పరి శ్రీనివాస్, పవన్‌కుమార్, రవి, హరీశ్, రాజ్‌కుమార్ ఉన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి

ధర్మారం,ఏప్రిల్29: పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టితో గెలిపించాలని పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని బొట్లవనపర్తి, పైడిచింతలపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచార కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి,నంది మేడారం ఎంపీటీసీ మిట్ట తిరుపతి, మాజీ ఎంపీపీ పాక మల్లేశ్వరి– వెంకటేశం,ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,గుర్రం మోహన్ రెడ్డి,మాజీ సర్పంచులు రెడపాక ప్రమీల శ్రీనివాస్, కారుపాకల రాజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నేత పూస్కూరు జితేందర్ రావు, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ప్రధాన కార్య దర్శి కూరపాటి శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు గుజ్జేటి కనకలక్ష్మి, నాయకులు పెంచాల రాజేశం,ఆకారి సత్యం,కల్లెపల్లి లింగయ్య,గూడూరి లక్ష్మణ్, బొంగాని తిరుపతి, కోండ్ర రాజేందర్, కాంపెల్లి అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ వ్యక్తిగత లేఖల పంపిణీ

గోదావరిఖని,ఏప్రిల్ 29: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ వ్యక్తిగత లేఖలను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు పీటీ స్వామి, మురళీధర్ రావు పంపిణీ చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తనతో ఉద్యమంలో పాల్గొన్న సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ తనను ఆశీర్వదించి ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను గాలికి వదిలేసి తెలంగాణ ప్రజలకు చేస్తున్న అన్యాయాల మీద ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతోపాటు ఈ ప్రాంత అభివృద్ధికై కృషి చేస్తానని విన్నవించారు.

ప్రచారం చేస్తున్న కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని

తండ్రి కోసం తనయ ప్రచారం

ధర్మారం,ఏప్రిల్29:పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం అతని కూతురు నందిని మండలంలోని పత్తిపాకలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి ఈశ్వర్ చేసిన అభివృద్ధి, ఎల్ఎం సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా చేసిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ధర్మారం : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జూలిపల్లి : కరపత్రాలు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు

తాగునీటి సమస్య పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

ఓదెల, ఏప్రిల్ 29: ఓదెలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని కొన్ని వాడలకు తాగునీరందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. జెండా చౌరస్తా నుంచి మడక రోడ్‌లో, నాగులకుంట, అంబేద్కర్ చౌరస్తా నుంచి రజక వాడతో పాటు పలు వీధులకు తాగునీరందడం లేదని వివరించారు. ఓదెలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని విన్నవించారు. నాయకులు కనికిరెడ్డి సతీశ్, తీర్థాల కుమారస్వామి, చింతం మొగిళి ఉన్నారు.

60 వేల టన్నుల ధాన్యం కొనుగోలు

కమాన్‌పూర్, ఏప్రిల్ 29 : జిల్లాలో రబీ సీజన్‌లో 3లక్షల టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసేందుకు అంచనా వేయగా, ఇప్పటివరకు 60వేల టన్నులు కొనుగోలు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మండలంలోన గుండారంలో పీఏసీఎస్, మండల కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తనిఖీ చేశారు. ధాన్యం విక్రయాలు, హమాలీల సంఖ్య, అక్కడి కేంద్రంలోని పరిస్థితులు, కాంటాల నిర్వహణ, ఏ సమయాల్లో నిర్వహిస్తున్నారు, రిజిస్టర్ల నిర్వహణ తీరును పరిశీలించడంతో పాటు సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆరిఫోద్దీన్, డీటీ కోటేశ్వరరావు, ఆర్ఐ సముదాని, ఏపీఎం శైలజాశాంతి, పీఏసీఎస్ కార్యదర్శి సంతోష్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

కమాన్‌పూర్ : కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

ఐకేపీ కేంద్రాలను తనిఖీ

రామగిరి, ఏప్రిల్ 29: నాగెపల్లి, లద్నాపూర్ ఐకేపీ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంచందర్ రావు, డీటీ రాకేశ్, ఏపీఎం స్వరూపరాణి, గిరిదావర్ రాజబాబు, ఐకేపీ సిబ్బంది, రైతులు ఉన్నారు.

గడువులోగా హోం ఓటింగ్ పూర్తి చేయాలి

జ్యోతినగర్, ఏప్రిల్ 29: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా హోం ఓటింగ్ పక్రియను పూర్తి చేయాలని జిల్లా ఆదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అన్నారు. ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో రామగుండం నియోజకవర్గ పరిధిలో హోం ఓటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. 85 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు , దివ్యాంగులకు ఇంటి వద్ద ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. అర్హుల దరఖాస్తులను ఆమోదించి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించాలన్నారు. హోం ఓటింగ్ రూట్ మ్యాప్, షెడ్యూల్ రూపొందించామని చెప్పారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా హోం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం దరఖాస్తుదారులకు అందించామన్నారు. బ్యాలెట్ పత్రాలను మే 2వ తేదీ వరకు హోం ఓటింగ్ బృందాలకు అందజేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఎన్టీపీసీలోని మేడిపల్లి గ్రామాన్ని సందర్శించి ఓటరు సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాలకుర్తి తహసీల్దార్ జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్లు విజయ్, తిరుపతి, స్వప్న ఉన్నారు.

కోల్‌సిటీ : ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

నిర్భయంగా ఓటు వేయండి

కోల్‌సిటీ, ఏప్రిల్ 29ః పటిష్టమైన వ్యవస్థ నిర్మాణం ఓటరుతోనే సాధ్యమవుతుందని, నీతి, నిజాయితీగా ఓటు వేయాలని రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ వద్ద స్వీప్‌పై సోమవాం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ప్రదర్శన నిర్వహించారు. ఇక్కడ సూపరింటెండెంట్ మనోహర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శానిటరీ సూపర్‌వైజర్ అశోక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విష్ణుప్రియ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామగిరి, ఏప్రిల్ 29: ఓటు హక్కు ప్రాధాన్యతపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కల్పించారు. మండలంలోని పన్నూరు పంచాయతీ పరిధిలో సోమవారం ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. మాజీ మండల అధ్యక్షుడు తోట చంద్రయ్య, ఎంపీటీసీ చిందం మహేశ్ , కళాకారులు జనగామ రాజనర్సు, ఈ పద్మ, వెంకన్న గౌడ్, మల్లేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

భారీగా నగదు పట్టివేత

పాలకుర్తి, ఏప్రిల్29: బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ నిర్వహించారు. ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.5.54 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బసంత్‌నగర్‌కు చెందిన జాకీర్ రూ.5లక్షలు, ఈసాలతక్కళ్లపల్లి గ్రామని చెందిన నరేష్ రూ.54000 అనుమతి లేకుండా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న నగదును ఎన్నికల ఎఫ్ఎస్‌టీ షబ్బీర్‌కు అందజేశారు.

రూ. 85వేల నగదు పట్టివేత

జ్యోతినగర్, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్టీపీసీ ఇందిరమ్మ కాలనీకి చెందిన కళ్లెపల్లి ఓదెలు నుంచి ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్ రూ. 85 వేల నగదు పట్టుకున్నారు. స్థానిక మేడిపల్లి నుంచి ఎఫ్‌సీక్రాస్ రోడ్ మధ్యలో ఎస్ఐ వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఓదెలు ద్విచక్ర వాహనంపై కనిపించడంతో తనిఖీ చేయగా రూ. 85వేల నగదు లభించింది. నగదుకు సంబంధించి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో ఎస్ఐ నగదును ఎఫ్ఎస్‌టీ టీమ్‌కు అప్పగించారు. ఈ నెల 24న మేడిపల్లి ఈ కళ్లెపల్లి ఓదెలు రూ. 7,95,960తో ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో పట్టుబడగా అనంతరం నగదుకు సంబంధించిన పత్రాలు చూపడంతో తిరిగి నగదు రూపాయలను అతడికి అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

దేహదానానికి దంపతుల అంగీకారం

కోల్‌సిటీ, ఏప్రిల్ 29: తమ మరణానంతరం దేహాలను మెడికల్ కళాశాలకు అప్పగించేందుకు ఓ జంట ముందుకు వచ్చింది. తమ పెళ్లి రోజున ఈ గొప్ప నిర్ణయం తీసుకుని పలువురికి ఆదర్శంగా నిలిచారు. గోదావరిఖని రమేశ్‌నగర్‌కు చెందిన కట్కూరి రాజశేఖర్–శ్రీచందన దంపతులు లక్ష్మీనగర్‌లో రెడీమేడ్ దుస్తుల వ్యాపారం నిర్వహిస్తున్నారు. సోమవారం తమ పెళ్లి రోజు పురస్కరించుకొని మరణానంతరం దేహాలను స్థానిక మెడికల్ కాలేజీకి ఇస్తామని అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు. సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజ మౌళికి పత్రాలను అందజేశారు. ఆ దంపతులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం అందజేసింది. ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, లింగమూర్తి, భీష్మాచారి, సానా రామకృష్ణారెడ్డి, నూక రమేశ్, అన్నపూర్ణ, చంద్రశేఖర్, కేఎస్ వాసు, స్వచ్ఛంద సంఘాల సలహాదారు దయానంద్ గాంధీ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయలక్ష్మీ, డాక్టర్ లక్ష్మీవాణి, శశికళ అభినందించారు.

డేంజర్ జోన్..

- కలవర పెడుతున్న రోడ్డు ప్రమాదాలు

రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

కమాన్‌పూర్, ఏప్రిల్ 29: కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ గుండా మండల కేంద్రంలోకి వెళ్లే ప్రధాన రోడ్డుపై వెళితే ప్రమాదం మాత్రం పక్కా అంటున్నారు స్థానికులు. కొద్ది రోజులుగా ఆ మార్గంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఆ రోడ్డుపై పగుళ్లు ఏర్పడడంతో పాటు ఇరు వైపులా కుంగింది. వాహనాలు ప్రయాణించేటప్పుడు ప్రధానంగా ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి కింద పడిపోతున్నాయి. ఆదివారం రాత్రి ఇదే రహదారిపై ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ వెళ్తున్న ఓ కుటుంబ సభ్యులు ప్రమాదానికి గురయ్యారు. ఇప్పటికే ఆ ప్రదేశంలో చాలా ప్రమాదాలు జరుగుతుండడంతో అటు వైపు వెళ్లేందుకు వాహన చోదకులు భయపడుతున్నారు. పాలకులు స్పందించి ఆ రహదారికి మరమ్మతులు చేసి ప్రమాణాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బసంత్‌నగర్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలికుడు రావేశ్ గుప్తా

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అబ్జర్వర్

పాలకుర్తి, ఏప్రిల్29: బసంత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల అబ్జర్వర్ రావేష్‌గుప్తా సోమవారం పరిశీలించారు. పాఠశాలలో ఉన్న పోలింగ్ బూత్‌ల సంఖ్య, గదుల ఏర్పాట్లు, విద్యుత్ సౌకర్యం ఇతర ఏర్పాట్లను రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పరిశీలకుల వెంట ఎస్.ఐ. స్వామి, ఆర్ఐ బానుకుమార్, బిఎల్ఓలు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్29: మండలంలోని వెన్నంపల్లి, మడిపల్లి, మడిపల్లి కాలనీ, పెగడపల్లి, గంగారం, ఊషన్నపల్లె, పెద్దంపేట, లక్ష్మీపురం, ఆరెపల్లె గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి ఆర్డీవో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గంగయ్య పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద సౌకర్యాలపై తహసీల్దార్ జాహెద్‌పాషాను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో బీఎల్‌వోలు పోల్ చిటీలు పంపిణీ చేస్తుండగా వారితో మాట్లాడారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఇక్కడ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రామగిరి, ఏప్రిల్ 29: పన్నూరులోని పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవో హనుమ నాయక్ సందర్శించారు. ఓటరు చిటీల పంపిణీని పరిశీలించారు. కేంద్రంలో అన్ని వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ రాంచందర్, బీఎల్వోలు పాల్గొన్నారు.

నేడు దర్యాపూర్‌లో సివిల్ రైట్స్ డే

ముత్తారం, ఎప్రిల్ 29: దర్యాపూర్‌లో మంగళవారం నేడు పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సుమన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, అంబేద్కర్, దళిత సంఘం నాయకులు పాల్గొని అవగాహన కల్పించాలని కోరారు.

ఎన్టీపీసీ బీ టైప్ గేట్‌లో అగ్నిప్రమాదం

జ్యోతినగర్, ఏప్రిల్ 29: ఎన్టీపీసీ టౌన్‌షిప్ బీటైప్ గేట్ సమీపంలో పేరుకుపోయిన చెత్తకు సోమవారం నిప్పు అంటుకోవడంతో మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. గమనించిన స్థానిక సెక్యూరిటీ సిబ్బంది, ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి ఫైర్ ఇంజిన్‌లతో చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో టౌన్‌షిప్‌లో పెనుప్రమాదం తప్పింది.

మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

మేడేను జయప్రదం చేయండి

సుల్తానాబాద్, ఏప్రిల్ 29: మేడే విజయవంతం చేయాలని సీఐటీయూ అనుబంధ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. యూనియన్ జనరల్ బాడీ సమావేశం సుల్తానాబాద్‌లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య అధ్